ఖమ్మం-వరంగల్ రహదారిపై ఘోర ప్రమాదం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మానుకోట జిల్లా పోలీస్‌లకు 16 పతకాలు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 188 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 05 జులై 2025

# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

- లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే








## కేంద్రంలో అధికారంలోకి వస్తాం..

# దేశాన్ని రక్షిస్తాం

- అబద్ధాల ప్రచారంలో మోడీ సిద్ధహస్తుడు
- విదేశీలు చుట్టే మోడీకి..మణిపూర్ వెళ్లే తీరిక లేదు
- తెలంగాణకు 11 ఏళ్లలో చేసింది శూన్యం
- కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే విమర్శలు

**హైదరాబాద్,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పురుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని

మిగతావి 2లో



# కెసిఆర్‌కు కొనసాగుతున్న చికిత్స

- ఆస్పత్రికి వచ్చిన కూతురు కవిత

**హైదరాబాద్,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఆయన కూతురు కవిత పరామర్శించారు. స్వల్ప అనారోగ్యంతో హైదరాబాద్‌లోని సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు కవిత శుక్రవారం వచ్చారు. కవిత ఆస్పత్రికి వెళ్లి కేసీఆర్‌ను పరామర్శించారు.

మిగతావి 2లో

## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత

# పౌర పురస్కారం

- ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగోతో సత్కారం



**న్యూఢిల్లీ,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు- అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల మధ్య నిర్మా ణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు. ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల

మిగతావి 2లో

## తెలంగాణ ప్రయోజానాలపై

# రాజీపడం

- గతంలోనే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం
- సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు




**హైదరాబాద్,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పదవులు బీఆర్ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం. కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి

మిగతావి 2లో

## మహారాష్ట్ర నుంచి భారీగా వస్తున్న

# వరదనీరు

- కాళేశ్వరం వద్ద ప్రాణహిత ఉధృతి



**భూపాలపల్లి,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం వద్ద ప్రాణహిత నది మరోసారి ఉధృతంగా ప్రవహిస్తోంది. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో నదికి వచ్చే వరద నీటి ప్రవాహం భారీగా పెరిగింది. దీంతో పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక వ్యాపార స్థలాలు పూర్తిగా నీట మునిగాయి. ఇప్పటి వరకు నీటి కొరతతో వెలిసిన నదీ తీరంలో గుడారాలు వేసుకుని వ్యాపార కార్యకలాపాలు సాగించిన స్థానికులు, వరద ఉధృతికి అవన్నీ కోల్పోయారు. మరోవైపు, నీటి ఉధృతి ఉన్నా కూడా భక్తులు పుణ్యస్నానాల కోసం నదిలోకి దిగుతున్న దృశ్యాలు అధికారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రమాదకర పరిస్థితుల్లో భక్తులు నదిలోకి ప్రవేశించడం పట్ల అధికారులు అప్రమత్తమవుతున్నారు. వరద ప్రవాహం పెరగడంతో నది పక్కన ఎలాంటి శాశ్వత ఏర్పాట్లు లేకపోవడం వల్ల, ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిబ్బందిని మోహరించారు. ఇక ఎగువ మహారాష్ట్ర నుంచి వస్తున్న భారీ వరద నీరు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీకి చేరుతోంది. ప్రస్తుతానికి బ్యారేజీకి పై నుంచి సుమారు 84,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లను ఎత్తి, అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. బ్యారేజీ వద్ద ఇన్‌ఎలో, అవుట్‌లో సమానంగా

మిగతావి 2లో




## ఆపరేషన్ సిందూర్...

# ముగ్గురితో యుద్ధం

- ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు
- పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం
- భారత్ బలగాల సమిష్టి విజయం ఇది
- డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్

**న్యూఢిల్లీ,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని

మిగతావి 2లో

పట్టాలు తప్పిన గూడ్స్





రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్
- అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి




# జూరాలకు భారీగా వరదనీరు

- 14 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల



**గద్వాల,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా నది పరీవాహక ప్రధాన జలా శయాలు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకొని జలకళను సంతరించుకున్నాయి. శుక్రవారం ఎగువ ప్రాంతం నుండి జూరాలకు 1,15,000 క్యూసె క్కుల వరద నీరు వచ్చి చేరుతు ఒడగా... ప్రాజెక్టు 14 గేట్లు దిగు వకు 95,566 క్యూసె క్కులను విడుదల చేస్తున్నారు. జూరాల కుడి, ఎడమ కాలువలు, బీమా లిఫ్ట్ 1, విద్యుత్ ఉత్పత్తికి

మిగతావి 2లో

# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

**- లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే**



**హైదరాబాద్,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

## కెసిఆర్‌కు కొనసాగుతున్న చికిత్స

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స అందిస్తున్న వైద్యులతో ఆమె మాట్లాడారు. గురువారం సాయంత్రం కేసీఆర్ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహాతో ఆస్పత్రిలో చేరారు. అనంతరం వైద్య బృందం ఆయనకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించింది. వీటిలో బ్లడ్ షుగర్ స్థాయిలు ఎక్కువగా ఉండటం, సోడియం స్థాయిలు తగ్గినట్టు గుర్తించారు. దీనిని నియంత్రించేందుకు అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంపై గురువారం రాత్రి వైద్యులు హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. 'కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉంది. నిశితంగా పర్యవేక్షణ కొనసాగుతోందని హెల్త్ బులిటెన్‌లో వివరించారు.

## తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని హరీశ్‌రావు నిలదీశారు. నాడైనా, నేడైనా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్ఎస్ సహించదు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడుతం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం. కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం అని హరీశ్‌రావు హెచ్చ రించారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. అని హరీశ్‌రావు నినదించారు.

## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడ్ టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని ప్రధాని తెలిపారు. తాను ఈ పురస్కారాన్ని 140 కోట్ల మంది భారతీయుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురాతన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవేసుకుపోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు.

## పట్టాలు తప్పిన గూడ్స్

**మహబూబ్‌నగర్,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబ్‌నగర్‌లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నగరంలోని బోయపల్లి గేట్ వద్ద 6వ నంబర్ బోగి పట్టాలు తప్పినట్లు- లోకో పైలట్ గుర్తించి రైలును నిలిపివేశారు. సుమారు 20 మీటర్ల మేర స్లీపర్ (సిమెంటు- పట్టాలు)పై రైలు వెళ్లింది. గూడ్స్ రైలు రామగుండం నుంచి తమిళనాడుకు వెళ్తుండగా ఈ ఘటన చోటు-చేసుకుంది. దీంతో మహబూబ్‌నగర్-కర్నూలు మార్గంలో 3 గంటలుగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. చెంగల్‌పట్టు-, హంద్రీ, మైసూర్, సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. పట్టాలు తప్పిన గూడ్స్ రైలు వద్ద మరమ్మతులు చేపట్టేందుకు కాచిగూడ నుంచి యాక్షన్ రిలీఫ్ -ట్రైన్‌ను అధికారులు రప్పించారు.



# కేంద్రంలో అధికారంలోకి వస్తాం..దేశాన్ని రక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణకు చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించార న్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. పలహ్గాం ఘటన తరవాత ఆపరేషన్ సింధూర్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా? అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీలాగా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్య్రం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. ÷ూజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్దాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు.

# ఖమ్మం-వరంగల్ రహదారిపై ఘోర ప్రమాదం

**● రెండు లారీలు ఢీకొని మంటల్లో ముగ్గురు దహనం**

**మహబూబాబాద్,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం - వరంగల్ హైవేపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మరిపెడ శివారు కుడియాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీ క్యాబిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. రెండు లారీల డ్రైవర్లు, క్లీనర్ మృతి చెందారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో మంటలు ఆర్పివేశారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటన వివరాల్లోకి వెళితే రెప్పపాటులో మూడు నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ మృత్యువాత పడ్డారు. ఈ హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజి సమీపంలోని జాతీయ రహదారి 563పై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం, జోద్‌పూర్, కేజర్ల ప్రాంతానికి చెందిన రాజురాం చౌదరికి ఇద్దరు కుమారులు. లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అందులో భాగంగానే చేపల దాణా కోసం విజయవాడ వెళ్లిన తండ్రి, చిన్న కుమారుడు సర్వణ్ రాం (23) రెండు లారీలతో విజయవాడ నుంచి రాజస్థాన్‌కు లారీలతో బయల్దేరారు. కుమారుడు లారీ ముందు వస్తుండగా పది నిమిషాల వ్యవధిలో తండ్రి లారీ వెనుక నుంచి వస్తోంది. అదే క్రమంలో వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి పరిధిలోని రాంనాథ్ తండాకు చెందిన గుగులోత్ గణేష్ (30) కరీంనగర్ నుంచి గ్రానైట్ లోడుతో కాకినాడకు వెళుతున్నాడు. మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజీ సమీపంలో సర్వణ్ రాం నడుపుతున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కరీంనగర్ నుంచి కాకినాడకు గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాళ్లు క్యాబిన్లపైకి దూసుకు రావటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి డ్రైవర్లు గుగులోత్ గణేష్, సర్వణ్, రాం క్లీనర్ బర్గత్ ఖాన్ (23) సజీవ దహనమయ్యారు. స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది ఘటనా -ధస్థలానికి చేరుకుని మంటలను




అదుపులోకి తెచ్చారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో కొడుకు లారీ వెనకాలే వస్తున్న తండ్రి రాజురాం చౌదరి తన కుమారుడి వాహనం ప్రమాదానికి గురైనట్లు- గుర్తించాడు. మృతుడు గణేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. క్లీనర్ బర్గత్ ఖాన్‌కు కూడా ఇటీవలే వివాహమైనట్లు- తెలుస్తోంది. జాతీయ రహదారిపై లారీలు దహనమవుతుండటంతో రెండు వైపులా భారీగా వాహనాలు నిలిపోయాయి. రాకపోకలకు అంతరాయం కలుగకుండా అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆపరేషన్ సిందూర్... ముగ్గురితో యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు. గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియా అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి.. 100 మందికి పైగా ఉగ్రవాదులును హతమార్చిన సంగతి తెలిసిందే.

## మహారాష్ట్ర నుంచి భారీగా వస్తున్న వరదనీరు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న నేపథ్యంలో, దిగువన ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ వరద ఉధృతికి సంబంధించి జిల్లా పాలన యంత్రాంగం ఇప్పటికే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. లోతట్టు ప్రాంతాలపై నిఘా పెట్టి, అవసరమైతే స్థానికులను ఖాళీ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వరద స్థాయిలను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. భక్తులు కూడా నదిలోకి వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న కార్పోరేటర్

**హైదరాబాద్,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న కార్పొరేటర్ అడ్డుకున్నారు. హైదరాబాద్‌లోని లింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ ప్రాంతంలో హైడ్రా ఆధ్వర్యంలో నాలా ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఈక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పనులను అడ్డుకున్నారు. హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు. నాలాలోకి వచ్చిన భవనాలు కూల్చకుండా సోమేశ్వరాలయానికి సంబంధించిన భూమి స్వాధీనం చేసుకొని నాలా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు దేవాదాయ శాఖ అధికారిణి భారతి ఆక్షేపించారు. నాలా ఆక్రమించిన వారిని వదిలేసి దేవాలయ భూమిని ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. ఈ విషయంలో కార్పొరేటర్‌ను కలగజేసుకోవద్దని కోరారు. చర్చలు సాగుతున్న క్రమంలో కూల్చివేతలు తాత్కాలికంగా ఆగిపోయాయి.


# జూరాలకు భారీగా వరదనీరు

(మొదటి పేజీ తరువాయి)

కోయిల్ సాగర్ సమాంతర కాలువలకు అన్నింటికీ కలిపి 1,27,659 క్యూసెక్కులకు వదులుతున్నట్లు- జూరాల వరద నియంత్రణ కార్యాలయ అధికారులు తెలిపారు. శుక్రవారం ఆల్మట్టి జలాశయం పూర్తిస్థాయి మట్టం 129.72 టిఎంసిలకు గాను 90.91 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుంచి 94,767 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు 1,00,670 క్యూసెక్కు లను వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 37.646 టిఎంసిలకు గాను 30.98 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుండి 99,583 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 99,583 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. జూరాల జలాశయం 9.667 టిఎంసిలకు గాను 7.991 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణ పూర్ జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టంతో కళకళలాడుతుండడంతో అక్కడి ప్రాజెక్టుల నుండి వస్తున్న వరద నీటితో జూరాల వద్ద జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకొని జూరాల ప్రాజెక్టులపై ఆధారపడి నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తుండడంతో ఆయకట్టు- రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్

**● అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి**



**హైదరాబాద్,జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్‌లో అరవింద్‌ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019లో జరిగిన బ్యాంక్ స్కామ్‌లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ.. ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతోంది. ఇప్పటికే అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం మరోసారి విచారణకు రావాలని నిర్మాతను ఈడీ అధికారులు ఆదేశించారు. 2024లో హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లోని వివిధ ప్రదేశాలలో సోదాలు చేసిన ఈడీ.. రూ.1.45 కోట్లను సీజ్ చేసింది. నిందితులు రూ.101.48 కోట్ల రుణ నిధులను మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇందులో అకౌంట్ హోల్డర్స్‌గా ఉన్న వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేస్తున్నారు. ప్రధానంగా బ్యాంక్ యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ.100 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాలపై ఈడీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

# సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడం దుర్మార్గపు చర్య

- కాంగ్రెస్ ఆరు హామీలు,420 డ్రామాలు..!
- అదే బాటలో మున్నేరు ప్రాజెక్ట్..
- మాజీ ఎం.ఎల్.ఎ భానోత్ హరిప్రియ





**బయ్యారం, జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నుండి ఇల్లందు నియోజకవర్గానికి నీరు అందించేందుకు డి.పి.ఆర్ తయారు చేసి 3200 కోట్లు నిధులు కేటాయించి ఉన్నామని దాన్ని పరిగణలోకీ తీసుకోకుండా డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడంపై ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు.శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ నుండి నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం హరిప్రియ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని గత బిఆర్ఎస్ పాలనలో మండలంలో 600 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. వీరి పాలనలో నర్సా తండా,తీత్రి తండా గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వలేదని అన్నారు.బయ్యారం పెద్ద చెరువు కు దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీరు తెస్తామని చోటా-మోటా నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు ద్వారా మన కళ్ళ ముందు నుండి నీటిని తరలిస్తూ ఇల్లందు నియోజకవర్గాన్ని ఎడారిగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, దీనిపై మాట్లాడవలసిన స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని మండిపడ్డారు.మున్నేరు ప్రాజెక్టు డ్యాం కు 160 కోట్లు కెటాయించి నిర్మాణాలు చేసి ఆ నీటిని మంత్రి పొంగులేటి పాలేరుకు తరలించాలని కుట్ర చేస్తున్నారని, ఇక్కడ రైతులు ఏమైపోయినా పర్వాలేదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఆర్థిక శాఖగా ఉన్న మంత్రి బట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వారైనా దీనిపై నోరు మెదపడం లేదని,గత డీ.పి.ఆర్ కు నిధులు మంజూరు చేయాలని, లేనియెడల దశలవారీగా రైతుల మద్దతు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ నాయకులను నిద్రపోనివ్వమని హెచ్చరించారు. మండలంలో 2023 లో 9 కోట్ల నిధులతో పలు పనులకు అప్పటి మంత్రి శంకుస్తాపనలు చేస్తే,నేటి కాంగ్రెస్ చోటా-మోటా నాయకుల తప్పుడు మాటలు విని,మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆవే పనులకు శిలా ఫలకాలు ఆవిష్కరించడం తో జనం నవ్వు కుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు క్షేత్ర స్థాయిలో అమలు కాలేదన్నారు,పంచాయతీ ల పాలన పడకేసిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టి మూడోసారి రైతుభరోసా వేశారని ఆరోపించారు. బూటకపు మాటలతో ప్రజలు విసిగిపోయారని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవడం ఎవరు ఆపలేరని అన్నారు.మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు బస్ సౌకర్యం గురించి ఎమ్మెల్యే నోరు ఎందుకు మేదపడం లేదని అన్నారు.అనంతరం పలు సమస్యలపై మాజీ జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు తో కలసి హరిప్రియ తహశీల్దార్ నాగరాజు కు వినతిపత్రం అందించారు.అనంతరం గంధంపల్లి గ్రామంలో బిగ్ టీవి రిపోర్టర్ నర్సింహారావు పై ఈ మధ్య కాలంలో జరిగిన దాడి విషయం తెలుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు,లక్ష్మణ్ నాయక్,మురళీకృష్ణ, ఐలయ్య,సంపత్ యాదవ్,భద్రయ్య,ఉదయ్,చంద్ర మౌళి, సింగారం శ్రీను, గంగుల సత్యనారాయణ, జెర్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కురవిలో జరుగు సిపిఐ జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయండి...

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి, జూలై 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో శుక్రవారం రోజున జరుగు జిల్లా మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, అభిమానులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభకు పది మంది సభ్యులకు 3 వేల సభ్యత్వాలు, మూడు వేల మంది భారీ మహాసభకు పాల్గొంటారని, జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యక్రమాలు సమీక్షించి, మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే కార్యకలాపాలు రూపొందించి, కేంద్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. కేంద్రంలో గత పది సంవత్సరాలుగా పాలనగావిస్తున్న బిజెపి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగామని గొప్పలకు పోవడం కాదు. తమ పాలనలో మునిపెన్నడూ లేని విధంగా నలభై శాతం సంపద కేవలం ఒక శాతం కుబేర్ల చేతిలో పోగుపడడంతో దేశంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగి ఆకలి, అనారోగ్యం, దారిద్ర్యం, పేదరికం, నిరుద్యోగం లలో ప్రపంచ రికార్డు సృష్టించడం సిగ్గుచేటన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మున్నేరు, ఆకేరు జలాలను సద్వినియోగం చేయాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు స్థాపించి, మహబూబాబాద్, కురవి ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, రాంపురం హై లెవెల్ బ్రిడ్జి కొత్త మండలాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు, నేడు కురవిలో ఉదయం 10 గంటలకు వెయ్యి మందితో కురవి గ్రామపంచాయతీ నుంచి భారీ బహిరంగ సభ వరకు ప్రదర్శనను నిర్వహిస్తామన్నారు. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. నేడు జరగబోయే మహాసభకు మేధావులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కర్ణం రాజన్న,పట్టణ కార్యదర్శి తురక రమేష్, కన్నె వెంకన్న, దూది కట్ల సారయ్య, కొమరయ్య, మింగు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంత అధ్వాన్నంగా రోడ్డుంటే ఏం చేస్తున్నారు?

- బావూపేట రహదారిపై మోకాళ్ల లోతు నీటి నిల్వ.
- కరీంనగర్ సిరిసిల్ల వెళ్లే ప్రయాణీకుల తీవ్ర అవస్థలు.
- అటుగా వెళుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ రోడ్డు దుస్థితిపై ఆరా.
- గత కొద్దిరోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని వాపోయిన స్థానికులు, వాహనదారులు
- వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన.
- వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి కేంద్ర మంత్రి.
- తక్షణమే రహదారిని బాగుచేయాలని ఆదేశం





**కరీంనగర్ రూరల్ జూలై4(పీసీడబ్ల్యూ న్యూస్):** అధికారిక కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ నుండి సిరిసిల్ల జిల్లాకు వెళుతున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గమధ్యలో బావూపేట రహదారిపై మోకాళ్ల లోతు నీటు ండటాన్ని చూసి బండి దిగారు. ఆ నీటిలో ప్రయాణం చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులను, ప్రయాణీకులను చూశారు. కేంద్ర మంత్రి ఆగడంతో స్థానికులు ఆయన వద్దకు రావడంతో ఈ నీళ్లు ఎప్పటి నుండి ఉన్నాయి అధికారుల దృష్టికి తీసుకురాలేదా అని అడిగారు. గత 15 రోజులుగా రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉన్నాయని, అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని స్థానికులు వాపోయారు. ఈ నీటిలో ప్రయాణం చేయడంవల్ల భారీగా ట్రాఫిక్ జాం అవుతోందని, వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. నిన్ననే మూడు ఆటోలు బోల్తా పడ్డాయని, అందులో ప్రయాణిస్తున్న వారు గాయాలతో బయటపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంచెం వాన కురిసినా ఈ రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. ఇంత జరుగుతున్నా తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని, స్థానిక నేతలు అధికారులపై ఎందుకు ఒత్తిడి తేలేదని అసహనం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే ఆర్ అండ్ బి ఉన్న తాధికారులకు ఫోన్ చేసి ప్రజలు ఇంతగా ఇబ్బంది పడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తగిన నిధులు లేవని జవాబివ్వడంతో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసి తక్షణమే బావూపేట రహదారిని బాగు చేయాలని, ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు.



# మానుకోట జిల్లా పోలీస్‌లకు 16 పతకాలు




**మహబూబాబాద్ జిల్లా జూలై 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి జోనల్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీమీట్ లో మహబూబాబాద్ జిల్లాకు 4 బంగారు, 9 రజత, 3 కాంస్య పతకాలు లభించాయి. మొత్తం 16 పతకాలను మహబూబాబాద్ జిల్లా పోలీస్ లుసాధించారు. బాంబు స్క్వాడ్ విభాగంలో పిసి రామ య్యకు ( గోల్డ్ 01, సిల్వర్01), అశోక్ పిసి(గోల్డ్ 01, సిల్వర్ 01), పిసి వి మహేష్ ( గోల్డ్ 01, సిల్వర్ 01), పిసి ఏ మహేష్ (సిల్వర్ 01), పిసి రాములు (గోల్డ్ 01), వీడియో గ్రాఫర్ విభాగంలో పిసి కుషాల్ కుమార్(సిల్వర్ 01), అబ్జర్వేషన్ విభాగంలో పిసి మధు (సిల్వర్ 01), ఫింగర్ ప్రింట్ విభాగంలో ఎస్ఐ ప్రవీణ్ (కాంస్య 01), పోలీస్ పోర్ట్రైట్ విభాగంలో పిసి మధు(సిల్వర్ 01), కంప్యూటర్ అవేర్నెస్ విభాగంలో పిసి సుమన్(సిల్వర్ 01)లిఅబ్దుల్ కధీర్ (గోల్డ్, బ్రంజ్) మొత్తం 16 మెడల్స్ సాధించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశానుసరం మహబూబాబాద్ జిల్లా నుండి నోడల్ ఆఫీసిర్ గా డిఎస్పీ శ్రీనివాస్ మరియు వారికీ కోచ్ గా బీడీ టీం పీసీ అంజయ్య టీం సభ్యులకు ప్రోత్సాహన్ని అందించారుఈ పతకాలను వరంగల్ పోలీస్ కమీషనరేట్ లోని రాణీ రుద్రమదేవి హాల్ నందు వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ అందజేశారు..

# లారీ బైక్‌ని ఢీకొనడంతో ఒకరు మృతి



**ఓదెల, జులై 04: (పీసీడబ్ల్యూ న్యూస్):** సిమెంట్ లారీ రూపంలో ఒకర్ని మృత్యువు కబళించింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. లారీ బైక్‌ను ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితులు,పోలీసుల కథనం మేరకు ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజు యాదవ్ స 38 సంవత్సరాలు కావేరి సీడ్స్ అగ్రి ఎంప్లాయ్ గా పని చేస్తున్నాడు. ఉద్యోగరీత్య ఓదెల నుండి పెగడపల్లి కి వెళ్లే క్రమంలో ఉదయం 10 గంటల సమయంలో ఓదెల మల్లికార్జున స్వామి టెంపుల్ సమీపంలో బైక్ పై వెళ్తుండగా సిమెంట్ లారీ వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో తలకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య శిరీష, ఇద్దరు కుమార్ లు రిషి కుమార్,లడ్డు ఉన్నారు. పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వహాస్పత్రి కి తరలించారు.

# పేదల చెక్కులతో రాజకీయం : ప్రణవ్ తీవ్ర విమర్శ






**హుజురాబాద్,జులై 04: (పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో జరుగుతున్న జాప్యంపై హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమానికి ఉద్దేశించిన ఈ చెక్కుల పంపిణీలో కౌశిక్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వంపై కోపాన్ని ప్రజలపై చూపడం సరికాదని ప్రణవ్ అన్నారు. నెలల తరబడి చెక్కులు పంపిణీ చేయకపోవడంపై ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులను పంపిణీ చేసేటప్పుడు ముఖ్యమంత్రి ఫోటోను తొలగించి పంచుతున్నారని, ఇది చెక్కులు పంచడం ఇష్టం లేనట్లేనని ఆయన విమర్శించారు."సోషల్ మీడియాలో స్వీయ ప్రచారం చేసుకోవడం కాకుండా, ప్రజల బాగోగులు కూడా చూడాలి," అని ప్రణవ్ హితవు పలికారు. గతంలో కూడా చెక్కుల గడువు ముగిసి రీవాలిడేషన్ కోసం తిరిగి పంపిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వంలో సమయానికి వచ్చిన చెక్కులను నెలల తరబడి ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని ప్రణవ్ స్పష్టం చేశారు.

## పాఠశాలలో రెండు అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం

● సహకరించిన మోల్డ్ టెక్ పరిశ్రమ, బాల వికాస్ ● పాల్గొన్న పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారు మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బాల వికాస్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ కాంట్రాక్టర్ జవీద్ మాతృమూర్తి, రాయల్ ట్రాన్స్పోర్ట్ ఇస్సాం ఇటీవల మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ వారి నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఎమ్మెల్యేతో పాటు మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి మున్సిపల్ చైర్మన్ తంజీం,సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మొహియుద్దీన్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా,యువ నాయకులు ముర్తుజా తదితరులు ఉన్నారు..

## క్షయ బాధితులకు పోషకాహార కిట్ల పంపిణీ

- ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడాలి
- డిటిసిఓ రవీందర్ రెడ్డి సూచనా



**హుజురాబాద్ జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోజిల్లా క్షయవ్యాధి నియంత్రణాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ్ యోజన కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. మద్యం సేవించకూడదని, పొగ త్రాగకూడదని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన ఉద్బోధించారు.క్షయ చికిత్సలో భాగంగా మందులకు, పరీక్షలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, అన్నీ ప్రభుత్వమే భరిస్తుందని డాక్టర్ రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాకుండా, క్షయ మందులు వాడే ఆరు నెలల పాటు ప్రతి నెలా వెయ్యి రూ.లు చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ చందు నాయక్, చెల్పూర్ వైద్యాధికారి డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజేందర్ రెడ్డితో పాటు టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు 128 జయంతి వేడుకలు

● అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య



**చిట్యాల, జులై 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ని ఘనంగా నిర్వహించారు . ముందుగా ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సంద్భంగా మల్లయ్య మాట్లాడుతు..అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. "ఆ మన్యం వీరున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం.జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రపు రాజేందర్. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు దుడపాక సాంబయ్య.అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య సలహా దారులు సరిగొమ్ముల రాజేందర్. మండల కోశాధికారి కనకం తిరుపతి. మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు. నాయకులు నేరెల్ల చేరాలు. తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మత సామరస్యానికి, త్యాగనిరతికి మొహర్రం పర్వదినం ప్రతీకగా నిలుస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా శుక్రవారం సాయంత్రం షర్బత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో హిందూ ముస్లిం సోదరులు కలిసి నిర్వహించుకునే పండుగ మొహర్రం అన్నారు. ధర్మ పరిరక్షణ, శాంతియుత సమాజ స్థాపన కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణత్యాగం నుంచి నేటి సమాజం తెలుసుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, షకీల్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సమక్షంలో మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో విట్టునాయక్ తాండా కి చెందిన మాజి వార్డ్ మెంబర్ లు శక్రు చౌహాన్,రాజు చౌహాన్, చౌహాన్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు ప్రకాష్ చౌహాన్,తారా సింగ్ రాథోడ్,గోపాల్ చౌహాన్, వారి బృందం కాంగ్రెస్ పార్టీ లో నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజిమ్, మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, మైనార్టీ నాయకులు గోరేమియమొగుడంపల్లి మండల పార్టీ జనరల్ సెక్రటరీ గోపాల్, గ్రామ మాజి సర్పంచ్ కేశు సింగ్ రాథోడ్,మాజి ఎంపీటీసీ చందు జాదవ్,డిప్యూటీ సర్పంచ్ శంకర్ ,డైరెక్టర్ కిషన్ ,రాజు జితేందర్,చందర్ ,జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా స్వేరోస్ నూతన కమిటీ ఎన్నిక

● నిందలు వేసి బొందపెట్టాలని చూసే వారే జై కొట్టేలా పని చేద్దాం: అధ్యక్షులుగా బీబీపేట్ కె రాజు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా స్వేరోస్ నూతన కమిటీని ప్రకటించిన సెంట్రల్ స్వేరోస్ సభ్యులు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు.గౌరవ అధ్యక్షులుగా నటరాజ్,అధ్యక్షులుగా బీబీపేట్ కె రాజు స్వేరో, ప్రధాన కార్యదర్శి గ మంగుళూరి వినోద్ కుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా స్వేరోస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు, బలుగూరి దుర్గయ్య కు, సెంట్రల్ స్వేరోస్ కమిటి అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్యకు ప్రత్యేక కృత్జ్ఞతలు తెలిపారు.తెలంగాణ స్వేరోస్ సంస్థకు పూర్వ వైభవం తీసుకుని వచ్చేలా నా వంతు బాధ్యత జిల్లా నాయకులతో కలిసి నెరవేర్చుతానని హామీ ఇస్తున్నాను అని ఆయన అన్నారు.సమాజాన్ని విద్య వైపు నడిపించే మహోన్నత బాధ్యత మనపై ఉన్నది.నిందలు అవమానాలు ఆరోపణలు ఎన్ని ఉన్నా మనం లక్ష్యం వైపు ప్రయాణం చెయ్యాల్సిన అవసరం ఉంది.నిందలు వేసి బొందపెట్టాలని చూసే వారే జై కొట్టేలా కసితో మనం పని చేద్దామని మిమ్మల్ని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. అలాగే సంగారెడ్డి జిల్లాలో ఉన్న ఐదు అసెంబ్లీ కమిటీలకు అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా సంగ్రామ్ స్వేరో ను,నారాయణఖేడ్ నియోజకవర్గం అధ్యక్షులుగా రాము స్వేరో ను,సంగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులుగా శ్రీనివాస్ కోస్గి స్వేరో ను,ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులుగా తలారి ప్రకాష్ స్వేరో ను,పటాన్చేర్ నియోజకవర్గం అధ్యక్షులుగా సంపత్ స్వేరో లను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

# రాష్ట్ర పురోగాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప నేత రోశయ్య




**కరీంనగర్,జూలై4(పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు పలువురు ముఖ్య నేతలతో కలిసి రోశయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అనేక శాఖలకు మంత్రి పదవులు చేపట్టి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించిన కొనిజేటి రోశయ్య రాష్ట్ర పురోగాభి వృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగింది, వారి మేధాశక్తితో రాష్ట్రంలో సుపరి పాలన అందించడంతోపాటు తెలంగాణ అభివృద్ధి కోసం తపించిన వ్యక్తిగా ఎంతో నిరాడంబర వ్యక్తిగా రాజకీయ విలువలు పాటించిన గొప్ప నాయకునిగా కార్యకర్తలతో పాటు ప్రజల అభిమానాన్ని చురగున్న రోశయ్య గారిని స్మరించుకుంటూ నేడు వారి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు నేటితరం యువకులకు స్ఫూర్తిదాయకులుగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ఉద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్, సీనియర్ నాయకులు బొబ్బిలి విక్టర్, నాయకులు దీకొండ శేఖర్, నెల్లి నరేష్ పోరండ్ల రమేష్, ఎండి చాంద్ పాషా, మాదాసు శ్రీనివాస్, మహేష్, జొన్నల రమేష్, హస్త పురం రమేష్, రూప్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేమికుడు, మాజీ సర్పంచ్ విశ్వమోహన్ మృతి బాధాకరం

● నివాళులు అర్పించిన జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండలం గొట్టిగర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్, ప్రకృతి ప్రేమికుడు విశ్వమోహన్ పటేల్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వమోహన్ ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు నాటిన కొన్ని వేల మొక్కలు ఇప్పుడు మహా వృక్షాలుగా మారి ప్రకృతి సమతుల్యాన్ని కాపాడుతున్నాయి అన్నారు భూమిలేని అనేక నిరుపేద కుటుంబాలను వారి కుటుంబ సభ్యులకు చెందిన సొంత భూములను పంచిపెట్టిన మహనీయులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ తంజీమ్, నామ రవి కిరణ్. మోయిుద్దిన్, తులసి, కళ్లెం రవి, యువ నాయకులు మిథున్ రాజ్, దీపక్ అప్పి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా నివాళులు

● సంగారెడ్డి జిల్లాలో వివిధ సంఘాలు, నాయకుల ఆధ్వర్యంలో నివాళులు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో.తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా వెంకటాపూర్ గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆయన త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించిన కురుమ సంఘం అధ్యక్షులు మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో సంగం సభ్యులు టి మల్లయ్య ,టి రాజు, ఓ మల్లేశం,జి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.పుష్ప నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి హెడ్ క్వాటర్స్ కెఎఫ్సి వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య కురుమ కి నివాళులు అర్పించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లను నిర్వీర్యం చేసేందుకే హార్ట్ ఫుల్ నెస్ సంస్థతో ఒప్పందం

● గుర్తింపు సంఘం ఈ ఒప్పందంపై గొంతు విప్పాలి ● సుదీర్ఘ అనుభవం,కోట్లాది మొక్కలు నాటిన సింగరేణి సంస్థ ఆ బాధ్యతను స్వచ్ఛంద సంస్థకు అప్పగించడంలో అంతర్యం ఏమిటి ● సింగరేణి యాజమాన్యం స్వచ్ఛంద సంస్థతో చేసుకున్న ఒప్పందంపై పునసమీక్షించుకోవాలి ● PSCWU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్...

**రామగుండం,జూలై4(పీసీడబ్ల్యూ న్యూస్):** 120 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ అనుభవం గల సింగరేణి, సింగరేణి సంస్థలో ప్రత్యేకంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ కొనసాగుతుండగా ఆ బాధ్యతలనుంచి తప్పించుకునేందుకు, ఆ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఈ చర్య వెనుక తమ బాధ్యత నుంచి సింగరేణి తప్పుకునే ఆలోచనలు, కుట్ర కోణాలు కూడా దాగి ఉన్నట్లు అనుమానిస్తున్నాం. దానిలో భాగంగానే ఇటీవల ఫారెస్ట్ డిపార్ట్మెంట్కు ఏజీఎం స్థాయి పోస్టును భర్తీ చేయలేదని భావిస్తున్నాం.సింగరేణి గని ప్రాంతంలో పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ మరియు అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా హెచ్ సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి, పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా మరియు పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం) వారితో సింగరేణి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం హైదరాబాద్ కు సమీపంలోని కన్హా శాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ నుండి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుండి డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు. ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది సింగరేణి సంస్థ ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తుంది. 14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతోంది కాగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ.ఎన్. బలరామ్ పేర్కొన్నారు. ఈ ఒప్పందంపై గుర్తింపు సంఘం గొంతు విప్పాలని కోరుతున్నాం. సింగరేణి సంస్థ స్వచ్ఛంద సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని పునస్సమీక్షించుకోవాలని అవసరమైతే రద్దు చేసుకోవాలని, సింగరేణి పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను సింగరేణి సంస్థనే తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



# ఖర్గే సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు...

● బెజ్జంకి క్రాస్ రోడ్డువద్ద 500 వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...

**మానకొండూర్,జూలై4(పీసీడబ్ల్యూ న్యూస్):** బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తల సమ్మేళనానికి కరీంనగర్ జిల్లా నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ సమ్మేళనానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతుండటంతో సభను సక్సెస్ చేయాలని రాష్ట్ర పార్టీ పెద్దలు నిర్దేశించడంతో అందుకు అనుగుణంగా భారీగా సమీకరణ చేశారు. అందులో భాగంగానే పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తరలించారు. హైదరాబాద్ సభకు వెళు తున్న మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని మానకొండూర్, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలతోపాటు కరీంనగర్ నగరానికి చెందిన సుమారు 500 వాహనాలకు బెజ్జంకి క్రాస్ రోడ్డు వద్ద పార్టీ కరీంనగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సభకు తరలి వెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, నాయకులు మోరపల్లి రమణారెడ్డి,



తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి,మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, గడ్డం మోహన్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్ కొండల్ రావు,పోలు రమేశ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, మాచర్ల అంజయ్య, రెడ్డిగాని రాజు, రాములు యాదవ్, కంది అశోక్ రెడ్డి, మానకొండూర్ మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి, మడుపు ప్రేమ్ కుమార్, జేడీ శ్యామ్, కోండ్ర సురేశ్. ఎండీ ఇర్ఫాన్, పెంచాల రాజయ్య, గన్నేరువరం మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీనాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, మాతంగి అనిల్, చింతల శ్రీధర్ రెడ్డి, చెట్కూరి అనంత్ రెడ్డి, మల్లేశం, బూర వేంకటేశ్వర్లు, నర్సయ్య, ఆర్.మల్లికార్జున్, తిరుపతి,కరుణాకర్ రెడ్డి, బెజ్జంకి మండలం నుంచి ఆ మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పులి కృష్ణ, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పులి సంతోష్. బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, కె.సందీప్, పి.మధుసూదన్ రెడ్డి, చెట్టి రాజు,ఇల్లంతకుంట మండలం నుంచి ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బి.రాఘవ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, ఎనగందుల ప్రసాద్, అనంతరెడ్డి,పాశం రాజేందర్ రెడ్డి, సంజీవ్ తదితరులు ఉన్నారు. అలాగే శంకరపట్నం మండలానికి పార్టీశ్రేణులు హుజూరాబాద్, హనుమకొండ మీదుగా హైదరాబాద్ కు తరలి వెళ్లాయి. సభకు వెళ్లిన వారిలో పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, పార్టీ నాయకులు కోరెం రాజిరెడ్డి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, నాంపెల్లి తిరుపతి, బండారి తిరుపతి, గట్టు తిరుపతిగౌడ్, పవన్ కుమార్, చంద్రమౌళి, షారుఖ్, అజయ్ తదితరులు ఉన్నారు.

# హుజూరాబాద్ స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు కృషి: జాయింట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్

**హుజూరాబాద్, జూలై4(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్‌ను నివాసయోగ్యమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్ పర్యవేక్షించారు.పట్టణంలోని 12, 13వ వార్డుల్లోని కరీంనగర్ ప్రధాన రహదారి వెంట ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.మల్టీ లేయర్ ప్లాంటేషన్, జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు వర్షపు నీరు నిలవకుండా మురికి కాలువల్లోని సిల్టును జేసీబీలతో తొలగించారు.స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు తడి, పొడి చెత్తల విభజన ప్రయోజనాలు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ప్రతి నెలా పురపాలక సంఘ కార్యాలయంలో జరిగే పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించి, 70 కిలోల చెత్తను సేకరించిన సిబ్బందిని అభినందించారు.23వ వార్డులో ప్రజలకు సీజనల్ వ్యాధులపై



అవగాహన కల్పించారు. దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత ఎంత ముఖ్యమో వివరించారు. కొత్తపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. ఇప్పల్ నర్సింగాపూర్‌లో ఉమెన్ ఫర్ ట్రీస్ లో నాటిన 200



మొక్కలను పరిశీలించి, వాటి సంరక్షణకు సూచనలు చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం కోసం నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించి, వారికి ముందస్తు వైద్య పరీక్షలు, మందుల పంపిణీకి సూచించారు.పురపాలక సంఘ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు, వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, జరుగుతున్న అభివృద్ధి పనులు, 100 రోజుల యాక్షన్ ప్లాన్‌పై ప్రశంసలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో పురపాలక సంఘం కమిషనర్‌కే. సమ్మయ్య,పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెం డెంట్ నారాయణ రెడ్డి, డా. జరీనా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన రైల్వే చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలి..

● రైల్వే స్టేషను ఎదుట ప్రయాణికులతో కలిసి సిపిఎం ఆందోళన

**గార్ల, జులై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ రైల్వే శాఖ ఇటీవల రైల్వే టికెట్ ఛార్జీలను పెంచి ప్రయాణికులపై భారాన్ని మోపిందని వెంటనే పెంచిన చార్జీలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల.సత్యవతి లు డిమాండ్ చేశారు. రైల్వే శాఖ ఇటీవల పెంచిన రైల్వే ఛార్జీల పెంపును నిరసిస్తూ సిపిఎం అధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైల్వే స్టేషను ఎదుట ప్రయాణికులతో కలిసి ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ రైళ్లలో సెకండ్ క్లాస్ ప్రయాణికులకు దూర ప్రయాణాలకు కిలోమీటరుకు 1 పైసా చొప్పున,అన్ని ఏసీ కోచ్‌లలో కిలోమీటరుకు 2 పైసల చొప్పున ఛార్జీలు పెంచి రైల్వే ప్రయాణికుల నడ్డి విరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.సూపర్‌ఫాస్ట్ చార్జీలు, రైల్వే రిజర్వేషన్ల చార్జీలను యధావిధిగా ఉంచి,నిరంతరం పేదలు ప్రయాణించే రైళ్ల చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసం అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .రైల్వే శాఖ ను ప్రయివేట్ పరం చేసే కుట్రలో భాగంగానే చార్జీలు పెంచారనీ ఆరోపించారు. వెంటనే పెంచిన రైల్వే చార్జీలను రద్దు చేసి పేద,మధ్యతరగతి కి చెందిన ప్రజలపై భారాన్ని తగ్గించాలని లేకపోతే రైల్వే ప్రయాణికుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.ఈ అందోళనలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వి.పి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి,మండల కమిటి సభ్యులు సిహెచ్ ఎల్లయ్య, ఎ.రామకృష్ణ,సిపియం కార్యకర్తలు జి.వీరభద్రం,ఎస్. నాగరాజు,బి.నరేష్, బి.ఝాన్సీ, ప్రవీణ్,కోటయ్య, రమేష్, సంపత్,నరేష్,ప్రసాద్,రైల్వే ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు



## తాసిల్దార్ కార్యాలయములో మాజీ మంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

- సీరోల్ తాసిల్దార్ పున్నం చందర్



**సీరోల్, జూలై 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ఆదేశాల మేరకు సీరోల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ వ్యవహరించిన కొణిజేటి రోశయ్య, జయంతిని ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ పున్నం చందర్ రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిధవర్లు, జూనియర్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు భారీగా కాంగ్రెస్ శ్రేణులు

- "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్" కార్యక్రమం




**హుజూరాబాద్, జూలై 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఐఎన్డీ అలయన్స్ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే "జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్" కార్యక్రమంలో పాల్గొనేందుకు హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు.. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించే ఈ "ఛలో హైదరాబాద్" కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్సాహంగా వెళ్ళారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు, హుజూరా బాద్ మండలం, పట్టణంతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండ లాలకు చెందిన కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు చేరుకున్నారు కార్యక్రమ ప్రాంగణంలో "జై కాంగ్రెస్... జై జై కాంగ్రెస్" నినాదాలతో కార్యకర్తలు ఉద్వేగాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో పార్టీ విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం వంటి కీలక అంశాలపై నాయకులు ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణకు ఈ కార్యక్రమం కొత్త దిశను నిర్దేశిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## హుజురాబాద్ బాలికల పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**హుజూరాబాద్, జూలై 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):** రేపటి పౌరులైన విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. హుజురాబాద్ ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలను ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ సందర్భంగా, ఫైర్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులకు అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలో, ముఖ్యంగా ఆయిల్ స్టోర్లలో ప్రమాదాలు జరిగినప్పుడు చేయకూడని పనులు, చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కొంటారు, వారి కార్యాచరణ విధానం ఎలా ఉంటుందనే విషయాలను కూడా కూలంకషంగా వివరించారు. లీడింగ్ ఫైర్‌మ్యాన్ వి. సురేందర్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, వారికి ఇటువంటి అంశాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాల హెచ్.ఎం. తిరుమల, ఉపాధ్యాయులు పి. ఈశ్వర్ రెడ్డి, రాములు, ఆసియా, మారుతి ప్రసాద్ స్వామిరావు, సదానందం, హుజురాబాద్ ఫైర్ స్టేషన్ నుండి ఫైర్‌మెన్‌లు సందీప్, శివారెడ్డి, చంద్రశేఖర్, డ్రైవర్ ఆపరేటర్ ప్రసాద్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# గంగాధరల మహిళల మెహందీ సంబరాలు..

**గంగాధర,జూలై4(పీసీడబ్ల్యూ న్యూస్):** గంగాధర మండల కేంద్రంలోని 9వ వార్డ్ లో స్థానిక మహిళలు శుక్రవారం మెహందీ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని మురిసిపోయారు. ఈ సందర్భంగా గంగాధర మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్రి లత మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయంగా వస్తోందని, ఎన్నో మూలిక లక్షణాలున్న గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్యానికి మంచిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పోతరాజు అంజలి,వాసాల లత,వాసాల సునీత,పోతరాజు లావణ్య,చిందం లావణ్య,ర్యాకం ప్రియ,ఉప్పు శ్రీలత,ముమ్మడి మాధవి,రజిత మరియు పిల్లలు పాల్గొన్నారు.

# బిగ్ టివి విలేఖరిపై దాడి అమానుషం ..

## - డబ్ల్యూజేఐ జిల్లా అధ్యక్షుడు పరామర్శ ..



**బయ్యారం, జులై 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో బిగ్ టీవీ విలేఖరి పిల్లల నరసింహారావు ను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల రెండున రాత్రి దారి కాచీ దాడి చేయడం అమానీయ సంఘటనని, సంఘటనకు పాల్పడిన ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని అన్నారు. బాధ్యులపై చట్టం, న్యాయస్థానం కఠిన చర్యలు తీసుకుంటారని తమ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

# వివేకవర్ధినిలో వివేకానందుడు దొడ్డి కొమురయ్యల వర్ధంతి

**కేసముద్రం జులై 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా కే సంఘం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద, దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికత విశిష్టతను హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దార్శనికుడు స్వామి వివేకానంద అన్నారు.తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరి పోసిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య అని అన్నారు.మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకొని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్క విద్యార్థి నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయంలో ఆషాడమాసం రెండో శుక్రవారం పూజలు

**షాద్ నగర్, జులై 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆషాడ మాసం రెండవ శుక్రవారం పురస్కరించు కొని పెద్ద జానంపేట 12వ వార్డులో పోచమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు ఎ అభిలాష్,అమరలింగేశ్వర ప్రవీణ్, రేటికల్ నందీశ్వర్,ఆకుల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు దిలీప్, ఆర్ ఎన్ రాజు, సుదీప్ జాదవ్, గంధ్రతి శివయ్య, రాజయ్య, గంధ్రతి కిరణ్, కిరణ్, ఎం. కృష్ణ, శ్రీశైలం, పూజారి ఉమాపతి, భక్తులు పాల్గొన్నారు.



# పీర్ల పండుగ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్న శ్రీరామ్ లక్ష్మి దంపతులు...

## ● ఘనంగా మొహర్రం వేడుకలు ● పీర్ల ఊరేగింపులో భాగంగా భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు



**జమ్మికుంట,జూలై 4(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో తప్పెట దరువులకు దూలా, అసోస్టూలా అంటూ అలాయి చుట్టు యువకులు చిందులు వేస్తూ ఎంతో ఉత్సాహంగా గ్రామాలలోను, పల్లెల లోను సాగే పీర్ల పండుగ ఉత్సవాలు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో కొనసాగింది. నేతృతంలో పీర్ల పండుగ వచ్చిందంటే పది రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా. సంబరంగా హిందూ, ముస్లిం అనే మత భావం లేకుండా అందరు కలిసి సంబరాలు జరుపుకోవడం అనవాయి తీ. అయితే మండలంలో తీవ్ర కరువు. పరిస్థితుల మూలంగా గ్రామాలలోని ప్రజలు వలసలు వెళ్లారు. కాగా మొహరం పండుగకు తమ మొక్కల డులు తీర్చుకోవడానికి చాలా మంది వలసల నుండి తమ గ్రామాలకు తిరిగి రావడంతో ఈపీర్ల పండుగ వేడుకలు ఎంతో సంబరంగా జరుపు కుంటున్నారు. పీర్ల పండుగ సందర్భంగా గ్రామాలలోని యువకులు వివిధరకాలైన వేషాలను ధరించి గ్రామంలో తిరుగుతూ అందరిని సంతోషపరుస్తారు. అమావాస్య తర్వా త చంద్రోదయం కాగానే ఆ రోజు నుండే మసీదులో పీర్లను నిలబెడతా రు. మొహర్రం వరకు ఈ ఉత్సవాలు గ్రామాలలో జరుగుతూనే ఉంటాయి. ఈప్రాంతంలోని ప్రజలకు వీర్ల పండుగ సందర్భంగా పీర్లకు మొక్కు బడులు చెల్లించుకుంటే తమ కష్టాలు తొలగిపోతాయనే భావంతో రకర కాలైన మొక్కుబడులను చెల్లిస్తుంటార 3. చాలా గ్రామాలలో పీర్ల పండుగనుముస్లింల కంటే హిందువులే ఎక్కువ గా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పీరీల నిర్వాహ కులు జలీల్ షేక్ అంకుస్ చాంద్ పాషా బిస్తే రాజయ్య అప్పాల శ్రీధర్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాదర శ్రీనివాస్ దాతృత్వం: శాలపల్లి పాఠశాలకు

# ఆల్కలైన్ వాటర్ ప్యూరిఫైయర్ విరాళం



**హుజురాబాద్, జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్):**శాలపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు దాతల సహాయం నిరంతరం అందుతోంది. ఈ క్రమంలో, నేడు మ్యాదర శ్రీనివాస్ సుమారు 15,000 రూపాయల విలువైన ఆల్కలైన్ జల శుద్ధి యంత్రాన్ని పాఠశాలకు విరాళంగా ఇచ్చి తమ గొప్ప మనసును చాటుకున్నారు.ఈ సందర్భంగా మ్యాదర శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ పాఠశాల నాకు ఎన్నో విషయాలు నేర్పింది. శుక్ర వారం ఆ రుణం కొంత తీర్చుకునే అవకాశం లభించింది," అని సంతోషం వ్యక్తం చేశారు. ఆయన తమ తల్లిదండ్రులతో కలిసి జల శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శారద మాట్లాడుతూ, "ఇకపై పిల్లలు నీళ్ల సీసాలు మోయాల్సిన అవసరం లేదు. వారికి పరిశుభ్రమైన నీరు ఇప్పుడు పాఠశాలలోనే లభిస్తుంది. పిల్లల భారాన్ని తగ్గించినందుకు మ్యాదర శ్రీనివాస్ కి మా కృతజ్ఞతలు," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు చిన్నక్క మల్లారెడ్డి, జడల అశోక్, గత ఉపసర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి, హైమావతి కృష్ణ, వార్తా విలేఖరి గన్ను శ్రీనివాస్, తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయుడు ఎం. సతీష్, పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శశిధర్ గౌడ్ బీఆర్ఎస్ వారియర్‌కు కష్టకాలంలో మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్

## ● పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ యువనాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్,బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె కృష్ణాంక్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వంపై సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేసినందుకు బీఆర్ఎస్ యాక్టివిస్ట్ నల్ల బాలు అలియాస్ శశిధర్ గౌడ్ పై అక్రమ కేసు పెట్టి, జైలుకు తరలించడాన్ని పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ యువనాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె కృష్ణాంక్, తీవ్రంగా ఖండించారు.ఈరోజు శశిధర్ గౌడ్ ఇంటి వద్ద పోలీసులు సోదాలు జరిపి, కుటుంబ సభ్యుల ఫోన్లు తనిఖీ చేయడాన్ని వారు ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా పేర్కొన్నారు.ట్విట్టర్‌లో లైక్, రీట్వీట్‌లకే కేసులు పెట్టే నియంతృత్వ పాలన కొనసాగుతుంటే, ప్రజల హక్కుల కోసం పోరాటం మేము ఆపము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవి కిరణ్ రెడ్డి, సాయి, శివ, రాకేష్, నరేష్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్సపల్లిలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## ● 150 మందికి పరీక్షలు, 50 మందికి ఆపరేషన్ల కొరకు శంకర్ ఐ హాస్పిటల్‌కు తరలింపు



**హుజురాబాద్, జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం, సిర్సపల్లి గ్రామంలో శుక్రవారం జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం గ్రామస్తులకు ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది. జయన్న ఫౌండేషన్ చైర్మన్ సరిత జైపాల్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో ఈ శిబిరం విజయవంతంగా పూర్తయిందని నిర్వాహకులు వెల్లడించారు.గ్రామ ప్రజల కంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వందలాది మంది ఉదయం నుంచే వచ్చారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల బృందం సుమారు 150 మందికి పూర్తిస్థాయి కంటి పరీక్షలు నిర్వహించింది. అత్యాధునిక పరికరాలతో కంటిచూపు, శుక్లాలు, గ్లకోమా వంటి వివిధ రకాల కంటి సమస్యలను పరిశీలించారు.పరీక్షల అనంతరం, ప్రాథమిక అంచనా ప్రకారం 50 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. సరైన సమయంలో శస్త్రచికిత్సలు చేయించుకోకపోతే కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తించి, వారికి తక్షణమే ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ 50 మందిని మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్‌లోని ప్రఖ్యాత శంకర్ ఐ హాస్పిటల్‌కు ప్రత్యేక వాహనాల్లో తరలించారు. ఆపరేషన్ల ఖర్చులతో సహా పూర్తి వైద్య ఖర్చులను జయన్న ఫౌండేషనే భరిస్తుందని చైర్మన్ సరిత జైపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.జయన్న ఫౌండేషన్ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణకు అందిస్తున్న ఈ సేవలను గ్రామస్తులు ఎంతగానో అభినందించారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. సరిత జైపాల్ రెడ్డి సేవానిరతిని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.

# భారీ ర్యాలీ..



## ● మూడు వందల వాహనాలతో హైదరాబాద్ సభకు తరలి వెళ్లిన వెలిచాల రాజేందర్ రావు..

**కరీంనగర్ జిల్లా జూలై 4(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లో శుక్రవారం జరిగే ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే హాజరయ్యే బహిరంగ సభకు కరీంనగర్ నుంచి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు భారీ ర్యాలీతో తరలి వెళ్లారు. కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయం వద్ద హైదరాబాద్ కు వెళ్ళే వాహనాల శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు.. 300 వాహనాలతో కాన్వాయ్ గా.. వందలాది మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ కార్పొరేటర్లతో కలిసి కరీంనగర్లో భారీ ర్యాలీ మధ్య ప్రజలకు అభివాదం చేసుకుంటూ రాజేందర్ రావు హైదరాబాద్ కు వెళ్లారు. రాజేందర్ రావు గీత భవన్ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ మల్లికార్జున కార్గే సభతో బిజెపి, బీఆర్ఎస్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ బహిరంగ సభకు వేలాది మంది స్వచ్ఛందంగా కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు తరలి వస్తున్నారని తెలిపారు. జై భీమ్ జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా దేశంలోనే కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి సభ హైదరాబాద్లో జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో సకల జనుల హితమే లక్ష్యంగా పాలన సాగుతున్నదని, సబ్బండ వర్గాల ప్రజలు ఆనందంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును మెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. రైతులు, పేదల సంక్షేమం కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. హైదరాబాద్ సభకు కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు స్వచ్ఛందంగా వందలాది మంది తన వెంట హైదరాబాద్కు పెద్ద సంఖ్యలో తరలి రావడం అభినందనీయ మన్నారు. అంతకుముందు కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతినీ పురస్కరించుకొని ఆ మహనీయుని చిత్రపటానికి రాజేందర్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక శాఖ మంత్రిగా అనేకమార్లు అత్యుత్తమంగా పనిచేశారని, అదే విధంగా ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. పేదల పెన్నిధిగా మంచి పేరు తెచ్చుకున్నారని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, డివిజన్, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభ పేరును "సామాజిక అన్యాయ సమర భేరీ"గా మార్చుకోండి...

**- ఏం ఉద్ధరించారని సభ పెడుతున్నారు?**
**- 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీకైనా ప్రధాని పదవిచ్చారా?**
**- అర్ధశతాబ్ద కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీని సీఎం చేశారా?**
**- దళిత, బడుగు, బలహీనవర్గాలకు మేలు కలిగే 6 గ్యారంటీలను కూడా అమలు చేయలేకపోయారే?**
**- జనాభాలో సగమున్న బీసీలకు కేబినెట్ లో ఎన్ని మంత్రి పదవులిచ్చారు?**
**- పొన్నం ప్రభాకర్ కు మంత్రి పదవిస్తే బీసీల గొంతు విన్పిస్తున్నారు.**
**- మరింత బీసీలకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదు.**
**- ఎంపీ నిధులతో సోలార్ ప్లాంట్లు, డిజిటల్ బోర్డులను కూడా ఏర్పాటు చేయిస్తానని కేంద్ర మంత్రి హామీ...**









**వేములవాడ,జులై4(పీసీడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ఏం ఉద్ధరించిందని 'సామాజిక న్యాయ సమర భేరీ' సభను నిర్వహిస్తున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. "ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని అర్ధశతాబ్దానికిపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇన్నేళ్లలో ఒక్కసారైనా బీసీని ప్రధానమంత్రిని, ముఖ్యమంత్రిని చేయలేదు? దళిత, బడుగు, బలహీనవర్గాలు అత్యధిక లబ్ది పొందే అవకాశమున్న 6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది. మరి ఏ ముఖం పెట్టుకుని సభను నిర్వహిస్తున్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రజలకు సమాధానం చెప్పాలి. లేకుంటే ఆ సభకు "సామాజిక అన్యాయ సమర భేరీ" అని పేరు మార్చుకోవాలి"అని పేర్కొన్నారు.ఈరోజు వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశాం. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి విద్యార్థులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. గిరిజన నృత్యాలతో ఆకట్టుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులు, జిల్లా బీజేపీ నేతలతో కలిసి పాఠశాలను సందర్శించిన బండి సంజయ్ అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల సమస్యలపై అధ్యాపకులు, విద్యార్థులతో ఆరా తీశారు. అనంతరం విద్యార్థుల విజప్తి మేరకు ల్యాబ్, ఇతర సౌకర్యాలను కల్పిస్తానని, దీంతోపాటు ఎంపీ నిధులతో సోలార్ ప్లాంట్, డిజిటల్ బోర్డును కూడా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే.దేశవ్యాప్తంగా 20 వేలకుపైగా గిరిజన జనాభా ఉన్న మండలాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. 728 స్కూల్స్ లక్ష్యం కాగా, దాదాపు 500 స్కూల్స్ ప్రారంభమైనయ్. 1.5 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సమాజంలో పూర్తిగా వెనుకబడ్డ ఆదివాసీ, గిరిజనులకు నవోదయ స్థాయిలో విద్యను అందించడం ద్వారా సమాజంలోని అసమానతలను తొలగించి విద్యలో సమానత్వం సాధించాలన్నదే ఈ ఏకలవ్య స్కూల్స్ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. చదువే కాకుండా క్రీడా, కళా, సాంస్కృతిక రంగాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను ఈ స్కూల్స్ ద్వారా సిద్ధం చేస్తున్నాం. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విధానంలో అత్యున్నతమైన నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నం. ఉచిత వసతి, భోజనం, డ్రెస్, పాఠ్యపుస్తకాలను అందిస్తున్నాం. ఏకలవ్య పాఠశాలల పథకాన్ని నిర్వహించేందుకు మొత్తం దాదాపు 25 వేల కోట్ల( 24614.88 లక్షలు) రూపాయలను కేంద్రం ఖర్చు చేస్తోంది. ఈ పాఠశాలల్లో దాదాపు 1 లక్షా 40 వేల మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నారు. తెలంగాణా వ్యాప్తంగా మొత్తం 23 పాఠశాలల్లో సుమారు 10 వేల మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తంగా 3 లక్షల 50 వేల మంది గిరిజన, ఆదివాసీ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని కేంద్ర లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది.ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూళ్లలో ఆన్లైన్ కోచింగ్ ఇస్తున్నారు. గిరిజన బిడ్డలకు అర్ధం కావడం కోసం ప్రాంతీయ భాషలను నేర్పేందుకు సంబంధిత భాషా బోధకులను నియమిస్తున్నాం. ఇక్కడి నుండి మెడిసిన్, ఇంజినీరింగ్, ఐటీ, లా తదితర కోర్సులకు గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే విద్యార్థులకు జాతీయ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద సాయం చేస్తున్నాం. కోర్సులు చదవాలనుకునే విద్యార్థులకు నేషనల్ ఫెలోషిప్ అందిస్తున్నాం. విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే వాళ్లకు నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ను అందిస్తున్నాం.సామాజిక న్యాయ సమరభేరి పేరును మార్చుకోవాలని సూచిస్తున్నా. దాని స్థానంలో సామాజిక అన్యాయ సమర భేరీ పెట్టుకుంటే మంచిది. కాంగ్రెస్ ఏం ఉద్ధరించిందని ఈ సభను పెడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ దేశాన్ని అర్ధశతాబ్దానికిపైగా కాంగ్రెస్ పాలించింది. ఇన్నేళ్లలో ఒక్కసారైనా బీసీని ప్రధానమంత్రిని చేశారా? బీజేపీ బీసీని ప్రధానిని చేసింది. దళిత వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును, మైనారిటీకి చెందిన అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా చేసిన ఘనత కూడా బీజేపీదే. చరిత్రలో ఎన్నడూలేని విధంగా 27 మంది ఓబీసీలను, 12 మంది దళితులను, 6గురు దళితులను, 8 మంది మహిళలను కేంద్ర కేబినెట్ లో చోటు కల్పించిన చరిత్ర బీజేపీదే. బీసీనైన నన్ను కేంద్ర మంత్రిగా చేసింది. పార్టీ పరంగా నాతోపాటు లక్ష్మణ్, దత్తాత్రేయలకు అనేక పదవులిచ్చింది బీజేపీ. బీసీకి చెందిన మోదీని ప్రధాని అయితే చాయ్ వాలా అంటూ హేళన చేసిన పార్టీ కాంగ్రెస్. అంతెందుకు ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లపాటు అధికారాన్ని చెలాయించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీనైనా సీఎం చేశారా? ఎందుకు చేయలేదు? బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం అవుతారని ప్రకటించిన నేత మోదీ. అట్లాగే 50శాతానికిపైగా బీసీ జనాభా ఉందని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కేబినెట్ లో ఎంత మంది బీసీలకు అవకాశమిచ్చారు. బీసీ నేత పొన్నం ప్రభాకర్ కు పదవి ఇస్తే బీసీల గొంతు విన్పించారు. మరింత మంది బీసీలకు ఇస్తే న్యాయం జరిగేది కదా. మరి ఏ ముఖం పెట్టుకుని సామాజిక న్యాయ సమరభేరి సభ పెడుతున్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు లేనేలేదు.మహిళలకు నెలనెలా రూ.2500లు, రూ.4 వేల ఆసరా పెన్షన్లు, రూ.4వేల నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, ఎకరానికి ఇంకా రైతు భరోసా కింద రూ.21 వేలు బకాయి, బోనస్ బకాయిలు ఎందుకు ఇవ్వలేదు? ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలోని 420 హామీలను ఎందుకు అమలు చేయలేకపోయారు? ఈరోజు జరిగే సామాజిక న్యాయ సమర భేరీలో వీటిపై ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమాధానం చెప్పాలి. యూరియా కొరతపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కావాలనే కేంద్రాన్ని బదనాం చేస్తున్నాయి. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధమవుతుంటే ఓర్వలేక బదనాం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుభవజులు. అధికారులు ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవాలు గ్రహించాలని కోరుతున్నారు. తెలంగాణకు గత సీజన్ లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే కేంద్రం 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చింది. అదనంగా దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా ఇచ్చింది. ఈ సీజన్ లో కూడా కోరినంత యూరియా ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. కానీ గత సీజన్ లో అదనంగా కేటాయించిన యూరియా ఎటు పోయింది? వాటిని ఏం చేశారో లెక్కలు చెప్పకుండా కేంద్రాన్ని బదనాం చేయడం సరికాదు. ఈ విషయంలో అడ్డదారులు పడితే తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనను కూడా కేంద్రం సానుకూల ధోరణితో పరిశీలించేందుకు సిద్ధంగా ఉంది.ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలు చెప్పాలని కోరుతున్నా.

---

# దొడ్డి కొమురయ్య అమరత్వం ఒక సంఘటన కాదు, సంఘటిత శక్తి

**● సిపిఎమ్ సంగారెడ్డి జిల్లా కమిటి.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 04 (పిసిడబ్ల్యూ న్యూస్):**నూనూగు మీసాల యుక్తవయసులోనే తన ఉడుకు నెత్తురుతో నేల తల్లికి రక్త తిలకం దిద్ది, పోరు శంఖం ఊదిన ధీరుడు దొడ్డి కొమురయ్య. అణిచివేతలే తిరుగుబాటుకు పురుడు పోస్తాయనేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక నిదర్శనమైతే, సామాన్యులు త్యాగాలతో అసామాన్యులుగా చరిత్రలో నిలిచిపోతారనేందుకు నిలువెత్తు సాక్ష్యం దొడ్డి కొమురయ్య.నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణచివేత, అరాచకాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాట తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం, దోపిడి, అణచివేతలపై నిస్వార్థంగా, ధైర్యంగా పోరాడేందుకు స్ఫూర్తి పతాకం. **దొడ్డి కొమురయ్య త్యాగం** దొడ్డి కొమురయ్య ఒక సాధారణ గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన యువకుడు. నిజాం పాలనలో భూస్వాములు, దొరలు రైతులను, కూలీలను దోపిడీ చేస్తూ, వెట్టిచాకిరీ, అన్యాయమైన పన్నులతో అణచివేస్తున్నారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతులు, కమ్యూనిస్టు నాయకులు ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు. కొమురయ్య అన్న దొడ్డి మల్లయ్య కమ్యూనిస్ట్ పార్టీ కడవెండి గ్రామ నాయకుడు. ఆయన ప్రభావంతో ఉద్యమంలో చేరాడు.జనగామ జిల్లా కడవెండి గ్రామంలో విసునూరు రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ దొరసాని లేవీ కోసం రైతులను, వెట్టిచాకిరి కోసం వృత్తిదారులను పెట్టే చిత్ర హింసలను తట్టుకోలేక సమ్మెకు దిగారు. తమ సమస్యలపై 1946 జులై 4న శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. అప్పుడే గొర్రెలకాడినుండి తినడానికి ఇంటికి వచ్చిన దొడ్డి కొమురయ్యకు నిరసన ప్రదర్శన విషయం తెలియగానే గొడ్డలి భుజాన పెట్టుకొని ఉత్సాహంతో పరిగెత్తి ప్రదర్శన ముందు వరుసలో చేరాడు. సమ్మె డిమాండ్ల నినాదాలతో కదులుతున్న ర్యాలీ జానకమ్మ దొరసాని గడి ముందుకు రాగానే విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి గూండాలు గడి గోడలపై నుండి కాల్పులు జరిపారు. గూండాల తుపాకీ గుళ్ళకు ఎదురొడ్డి దొడ్డి కొమురయ్య నేలకొరిగాడు. ఆయన బలిదానం ప్రజలలో ఆగ్రహ జ్వాలలను రగిల్చింది, రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికింది. ఉద్యమం మరింత ఉధృతమైంది.ఆనాటి రైతాంగాన్ని ఉత్తేజపరిచినట్లే, నేటికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై పోరాడేందుకు స్ఫూర్తినిస్తూనే ఉంది.**దొడ్డి కొమురయ్య స్ఫూర్తి అంటే...?అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడటం.** కొమురయ్య లాంటి సామాన్య వ్యక్తులు అన్యాయాన్ని ఎదిరించిన తీరు, ఈ రోజు రైతులకు, కార్మికులకు స్ఫూర్తినిస్తుంది. వ్యవసాయ సంక్షోభం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, బలవంతపు భూ సేకరణ వంటి సమస్యలు రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నాయి. ఉపాధి లేమి వ్యవసాయ కూలీల జీవితాలను చిన్నాభిన్నం చేసింది. ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు పోరాటాలు జరుగుతున్నాయి. మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఉద్యమం ఇటువంటి అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన సమరమే. ఆయన త్యాగం, ధైర్యం ప్రజలు ఐక్యంగా నిలబడి పోరాడితే ఎటువంటి అణచివేతనైనా ఎదుర్కొనవచ్చని నిరూపిస్తుంది. **సామాజిక సమానత్వం కోసం పోరాటం.** కొమురయ్య పోరాటం కేవలం భూమి కోసం మాత్రమే కాదు, సామాజిక సమానత్వం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం కూడా. కుల, వర్ణ వివక్షలు, సామాజిక అసమానతలు ఈ రోజు కూడా సమాజంలోకొన సాగుతున్నాయి. మతోన్మాదం పడగవిప్పి బుసలు కొడుతోంది. దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, మహిళలు, ఇతర అణగారిన తరగతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు, హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమాలు కొమురయ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. ఆయన త్యాగం, సమానత్వం కోసం పోరాడే ప్రతి వ్యక్తికి బలాన్నిస్తుంది. **సామూహిక ఐక్యతా శక్తి** కొమురయ్య మరణం వేలాది మంది గ్రామస్తులనే కాదు, నిజాం సంస్థానంలోని ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చి సాయుధ పోరాటానికి సిద్ధం చేసింది. ఈ సామూహిక ఐక్యత ఆనాటి పోరాటానికి కీలకం. ఈ రోజు కూడా, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రజల ఐక్యత అవసరం. కానీ కులం, మతం, ప్రాంతం వంటి వివిధ అస్థిత్వాల పేరుతో పాలక వర్గాలు ప్రజలను చీలుస్తున్నారు. దొడ్డి కొమురయ్యను ఒక కులానికి పరిమితం చేసి, ఆయన త్యాగాన్ని వక్రీకరించే కుట్రలు జరుగుతున్నాయి. కుల, మతాలకతీతంగా కొమురయ్య త్యాగం ప్రజలందరినీ ఐక్యం చేసే పోరుబాటలో నిలిపింది. మనకు ఐక్యత ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది.**యువతకు స్ఫూర్తి** కొమురయ్య కేవలం 19 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను అర్పించాడు. ఈ రోజున్న యువత సామాజిక మార్పు కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా గొంతెత్తాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. పాలక వర్గాలు యువతను డ్రగ్స్, మద్యం, అశ్లీలత వంటి పెడ మార్గం వైపు ద మళ్ళిస్తున్నారు, నిర్వీర్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొమురయ్య ధైర్యం, యువతకు తమ శక్తిని,



బాధ్యతను గుర్తుచేస్తుంది. దారి చూపుతుంది. తెలంగాణ ప్రభుత్వం 2023లో దొడ్డి కొమురయ్య జయంతి ఏప్రిల్ 3, వర్ధంతి జులై 4 ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఇది ఆయన త్యాగానికి గుర్తింపు. కొమురయ్య స్ఫూర్తి కేవలం వార్షిక గుర్తింపుతో ఆగిపోయేది కాదు. దొడ్డి కొముర య్య త్యాగం ఒక సామాన్య వ్యక్తి అసామాన్య ధైర్యంతో అన్యాయా న్ని ఎలా ఎదిరించగలడో చాటిచెప్పింది. దోపిడి, కుల వివక్షత, సామాజిక అణిచివేత, అన్యాయానికి వ్యతిరేకంగా, సమానత్వం కోసం, దోపిడి లేని సమాజం కోసం సామూహిక ఐక్యతతో పోరాడేందుకు మనకు దారి చూపుతుంది. ఆయన త్యాగం, ఒక చారిత్రక సంఘటనగా మాత్రమే కాక, సమాజంలో న్యాయం, సమానత్వం కోసం పోరాడే ప్రతి వ్యక్తికి నిత్య చైతన్యంగా నిలుస్తుంది.



# మహేశ్ సినిమా కోసం ఎదురుచూస్తున్న

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా సూపర్‌స్టార్ మహేశ్ బాబు అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. తాను ఈ ఏడాది ఒక భారతీయ చిత్రంలో నటిస్తున్నట్లు ప్రియాంక చెప్పడంతో, మహేశ్ బాబుతో దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' గురించేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా ఓ కీలకపాత్రను పోషిస్తున్నారు.వివాహం తర్వాత హాలీవుడ్‌లో స్థిరపడిన ప్రియాంక చోప్రా, ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను ఇండియాను, ఇక్కడి సినిమాలను చాలా మిస్ అవుతున్నట్లు తెలిపారు. "ఈ సంవత్సరం నేను ఓ భారతీయ చిత్రంలో నటిస్తున్నాను. ఆ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారతీయ ప్రేక్షకులు నాపై చూపించే ప్రేమ ఎంతో విలువైనది" అని ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం 'ఎస్ఎస్ఎంబీ29' షూటింగ్ దశలో ఉంది. అటవీ నేపథ్యంలో సాగే ఈ అడ్వెంచర్ థ్రిల్లర్‌ను రాజమౌళి భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరికొత్త లుక్‌తో, మునుపెన్నడూ చూడని పాత్రలో అలరించనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక ఇదే ఇంటర్వ్యూలో, తనకు ఊహ తెలిశాక థియేటర్‌లో చూసిన మొదటి సినిమా మణిరత్నం 'బొంబాయి' అని, ఆ అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ప్రియాంక గుర్తుచేసుకున్నారు.

# ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి విషమం..
# ఆదుకునేందుకు ముందుకొచ్చిన ప్రభాస్!





సినీ నటుడు ఫిష్ వెంకట్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వేళ, ఆయనకు అండగా నిలిచేందుకు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ముందుకొచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకట్ ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రభాస్ బృందం హామీ ఇచ్చింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు కాస్త ఊరట చెందారు.కొంతకాలంగా ఫిష్ వెంకట్ ఆరోగ్యం క్షీణించడంతో, ఆయనను బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆయన రెండు కిడ్నీలు విఫలమైనట్లు, గత నాలుగేళ్లుగా డయాలసిస్‌పైనే జీవిస్తున్నట్లు ఆయన కుమార్తె స్రవంతి కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం వెంకట్ పరిస్థితి విషమంగా ఉందని, వెంటనే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారని ఆమె తెలిపారు. ఇందుకు సుమారు రూ. 50 లక్షలు ఖర్చవుతుందని, దాతలు ఎవరైనా ఆదుకోవాలని ఆమె మీడియా ద్వారా వేడుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న హీరో ప్రభాస్ బృందం వెంటనే స్పందించింది. ప్రభాస్ అసిస్టెంట్ తమకు ఫోన్ చేశారని, "కిడ్నీ ఇచ్చే దాతను సిద్ధం చేసుకోండి, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు మొత్తం మేం చూసుకుంటాం" అని హామీ ఇచ్చారని స్రవంతి మీడియాకు వెల్లడించారు. ప్రభాస్ చూపిన ఉదారతకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం తమ కుటుంబం కిడ్నీ దాత కోసం అన్వేషిస్తోందని స్రవంతి చెప్పారు. "నాన్న బ్లడ్ గ్రూప్‌తో నా రక్తం గ్రూప్ మ్యాచ్ కాలేదు. నాన్న తమ్ముడి గ్రూప్ మ్యాచ్ అయినా, ఆయనకు ఆరోగ్య సమస్యలు ఉండటంతో వైద్యులు వద్దన్నారు. దీంతో దాతల కోసం పలు సంస్థలను సంప్రదిస్తున్నాం" అని ఆమె వివరించారు. ఆది, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది, డీజే టిల్లులి వంటి అనేక చిత్రాల్లో ఫిష్ వెంకట్ తన నటనతో ప్రేక్షకులను మెప్పించిన విషయం తెలిసిందే.


# భారీ రేటుకు డ్యూడ్ డిజిటల్ రైట్స్




షార్ట్ ఫిల్మ్స్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన ప్రదీప్ రంగనాథన్ ఆ తర్వాత డైరెక్టర్ గా, హీరోగా మారి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. హీరోగా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తో దూసుకెళ్తున్న ప్రదీప్ స్వీయ దర్శకత్వంలో చేసిన లవ్ టుడే సినిమాతో మంచి హిట్ ను అందుకున్నారు. ఆ తర్వాత డ్రాగన్ సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో చాలా బాగా పాపులరయ్యారు. డ్రాగన్ సినిమాతో రూ.100 కోట్ల క్లబ్ లో చేరిన ప్రదీప్ రంగనాథన్ ఆ సక్సెస్ ఇచ్చిన జోష్ లో వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. అందులో భాగంగానే ప్రస్తుతం ప్రదీప్ రెండు సినిమాలు చేస్తున్నారు. అందులో ఒకటి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ కాగా రెండోది డ్యూడ్ అనే యూత్ ఫుల్ సినిమా. స్టార్ డైరెక్టర్ సుధా కొంగర వద్ద అసిస్టెంట్ గా వర్క్ చేసిన కీర్తీశ్వరన్ డ్యూడ్ తో డైరెక్టర్ గా మారుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రేమలు ఫేమ్ మమిత బైజు హీరోయిన్ గా నటిస్తుండగా, ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. డ్యూడ్ మూవీలో సీనియర్ హీరో శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ రైట్స్ గురించి సోషల్ మీడియాలో ఓ క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. డ్యూడ్ సినిమా రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయని అంటున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ డ్యూడ్ సినిమా డిజిటల్ హక్కులను ఏకంగా రూ.25 కోట్లకు కొనుగోలు చేసిందని సమాచారం. డ్యూడ్ సినిమా హక్కులు ఈ రేంజ్ రేటుకు అమ్ముడు పోవడానికి కారణం ప్రదీప్ కు ఉన్న వరుస హిట్లతో పాటూ, అతనికి ఉన్న ఫాలోయింగేనని అంతా భావిస్తున్నారు. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. వరుస హిట్లతో దూసుకెళ్తున్న ప్రదీప్ కు ఈ సినిమా ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి

# యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న 'హరిహర వీరమల్లు'.. 24 గంటల్లోనే ఆల్ టైమ్ రికార్డు!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం విడుదలకు ముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఈ నెల 24న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో గురువారం విడుదల చేసిన ఈ చిత్ర ట్రైలర్, యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 24 గంటల్లోనే ఈ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి అసాధారణ స్పందన లభించింది.ఒక్క తెలుగు వెర్షన్ ట్రైలరే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, టాలీవుడ్‌లో ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఇక అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్‌కు 24 గంటల్లోనే 61.7 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఇది కేవలం ఒక రికార్డు మాత్రమే కాదని, భవిష్యత్తులో రాబోయే సినిమాలకు ఒక హెచ్చరిక అని కూడా చిత్రబృందం పేర్కొంది.చారిత్రక కథాంశంతో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పిస్తున్నారు. మొదట ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహించగా, కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకోవడంతో మిగిలిన భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేశారు.




# అక్కడ గెలిచిన
# మానుషి ఇక్కడ ఓటమి



ఇండియన్ ముద్దుగుమ్మలు అంతా కోరుకునే అందాల తార కిరీటంను హర్యానా రాష్ట్రంకు చెందిన మానుషి చిల్లర్ 2017లో దక్కించుకుంది. ఫెమినా మిస్ ఇండియా 2017 పోటీల్లో హర్యానా రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన మానుషి చిల్లర్ అదే ఏడాది మిస్ ఇండియా వరల్డ్ 2017 టైటిల్‌ను గెలుచుకుంది. ఇండియాకు 17 ఏళ్ల తర్వాత మిస్ వరల్డ్ కిరీటాన్ని అందించిన ముద్దుగుమ్మగా మానుషి చిల్లర్ నిలిచింది. ఈ అరుదైన గౌరవం, అందాల కిరీటం దక్కించుకున్న ఆరవ భారతీయురాలుగా మానుషి చరిత్రలో నిలిచింది. సాధారణంగా అందాల పోటీల్లో విజయం సాధించిన వారు ఎక్కువగా సినిమాల్లో అడుగు పెడుతూ ఉంటారు, చాలా మంది అదే విధంగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టారు.‌ మానుషి సైతం బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. అందాల కిరీటం వచ్చిన తర్వాత కొంత గ్యాప్ తీసుకుని మానుషి చిల్లర్ సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇవ్వడం జరిగింది. 2022లో సామ్రాట్ పృథ్వీరాజ్ అనే పౌరాణిక సినిమాలో మానుషి నటించింది. తక్కువ సమయంలోనే మానుషికి హీరోయిన్‌గా మంచి గుర్తింపు లభించింది. మానుషి హీరోయిన్‌గా మొదటి ప్రయత్నం విఫలం అయింది. మానుషి చిల్లర్ మొదటి సినిమా అట్టర్ ఫ్లాప్ కావడంతో మళ్లీ ఆఫర్లు వచ్చేనా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ మానుషి చిల్లర్‌కి అదృష్టం కలిసి వచ్చింది. ఆ వెంటనే ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ అనే సినిమాలో నటించింది. ఆ సినిమా సైతం ఈమెకు ఆశించిన స్థాయిలో హిట్ తెచ్చి పెట్టలేదు.





# బ్యాంక్ స్కామ్ కేసు.. ఈడీ విచారణ ఎదుర్కొన్న నిర్మాత అల్లు అరవింద్

తెలుగు సినీ పరిశ్రమలో సంచలనం రేగింది. ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విచారించారు. హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థకు సంబంధించిన రూ.101 కోట్ల బ్యాంక్ రుణ మోసం కేసులో ఆయనను సుమారు మూడు గంటల పాటు ప్రశ్నించి, వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఈ పరిణామం టాలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే, రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ సంస్థలు 2017-19 మధ్యకాలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.101 కోట్ల రుణం తీసుకుని ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రుణ నిధులను సంస్థ యజమానులు సొంత ప్రయోజనాలకు, అక్రమ నగదు బదిలీకి వాడారని ఈడీ గుర్తించింది. మొదట సీబీఐ కేసు నమోదు చేయగా, ఆ తర్వాత మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది.ఈ దర్యాప్తులో భాగంగా రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థతో అల్లు అరవింద్‌కు చెందిన సంస్థలకు మధ్య కొన్ని అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ లావాదేవీలపై స్పష్టత కోరుతూ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి హాజరైన అల్లు అరవింద్‌ను అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.విచారణ ఇంకా పూర్తికానందున, వచ్చే వారం మరోసారి తమ ఎదుట హాజరుకావాలని ఈడీ అధికారులు ఆయనకు సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రామకృష్ణ గ్రూప్ యజమానులు వి. రాఘవేంద్ర, వి. రవి కుమార్‌లతో అల్లు అరవింద్‌కు ఉన్న సంబంధాలపై కూడా ఈడీ ఆరా తీస్తోంది.